విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

దేవాలయాల్లో దొంగతనాలు

విశాలాంధ్ర-తాడేపల్లి: కార్పొరేషన్ పరిధిలోని పెనుమాకలో సోమవారం తెల్లవారుజామున బ్రహ్మంగారి గుడి, రాములవారి గుడిలో ఒకే రాత్రి వరుస దొంగతనాలు జరిగాయి. రాముల వారి ఆయంలో ఉన్న సీసీ కెమెరాల ద్వారా దొంగను గుర్తించారు. రాముల వారి గుడి ఛైర్మెన్ మన్నం అప్పాజీ తాడేపల్లి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాటి జ్ఞాపకాలు మధురస్మృతులు

విశాలాంధ్ర-శావల్యాపురం : ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులేనని 1989-1990 నాటి విద్యార్థులు, గురువులు పేర్కొన్నారు. మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో ఒకే చోట కలుసుకుని, పాత జ్ఞాపకాలను నెమరువేసుని, ఆనాటి మరపురాని మధురమైన సంఘటనలు, చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకుని ఆద్యంతం ఉల్లాసంగా, సంతోషంగా గడిపారు. 32 సంవత్సరాల తరువాత ఒకే చోట చేరి ఒకరికొకరు పరిచయం చేసుకుని కుశల ప్రశ్నలు వేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో స్థిరపడిన వారంతా పాఠశాల వద్దకు విచ్చేసి తాము చదువుకున్న పాఠశాల ప్రాంగణంలో కలియదిరిగారు. తరగతి గదులను చూసుకుని మురిసిపోయారు. విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు చిలకల జాన్ సుందరరావు, గాజుల వెంకటేశ్వర్లు, అరిగెల యోగ్యయ్య, అవ్వారు వెంకటేశ్వర్లు, లింగాల వెంకటేశ్వర్లు, చిలకల జాన్ లోస్‌లను ఘనంగా సత్కరించారు. సమావేశం నిర్వహణకు కృషి చేసిన గ్రేసు విమలను సత్కరించారు. ఈ ఆత్మీయ సమావేశంలో చిట్టేటి రవి, సనిశెట్టి గురు వీరాంజనేయులు, పాపసాని వెంకటేశ్వర్లు, అబ్బూరి శ్రీనివాసరావు, ఏడుకొండలు, కుమార్, అంబూరు రాజశేఖర్ పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి ఊరేగింపు

విశాలాంధ్ర, వినుకొండ: స్థానిక కొండమెట్ల వద్ద వేంచేసి ఉన్న అతి పురాతనమైన లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ప్రధాన సేవకులు జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ ధనుర్మాస ఉత్సవ ముగింపు సందర్భంగా స్వామివారి ఊరేగింపును మెయిన్ బజార్ నుండి పట్టణ వ్యాపార అసోసియేషన్ పెద్దలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పూర్వం స్వామి వారిని మేళతాళాలతో పట్టణ పురవీధులలో ఉత్సవమూర్తులతో ఊరేగింపు నిర్వహించే వారిని ఈ కార్యక్రమాన్ని కానుల పండగగా పెద్ద ఎత్తున మహిళలు నిండు బిందెలతో దారి పొడవునా వారు పోసి కొబ్బరికాయలు కొట్టి మంగళ హారతులతో స్వామివారికి నీరాజనాలు ఇవ్వడం ఎంతో మంచిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాజుల మాల్యాద్రి బృందమును దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సనిశెట్టి. లక్ష్మీనారాయణ, కొత్త మాసు. శివ, రెడ్డి. నగేష్, నరసింహ, రాము, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గి గ్రామంలో వేంచేసియున్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 69వ వార్షిక కళ్యాణ మహోత్సవము వైభవంగా జరిగింది. పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మంగళగిరి సత్యనారాయణ భక్తులకు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కళ్యాణ మహోత్సవం పురస్కరించుకుని ఎస్సై వెంకటరమణ దంపతులు, పలువురు పుణ్య దంపతులు పీటల మీద కూర్చొనగా అర్చకులు స్వామి వారి కళ్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం దాతలు భక్తులకు ఫలహారం పంపిణీ చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ పురవీధుల్లో స్వామివారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు నిర్వహించారు. భక్తులు రాకతో ఆలయం కిటకిటలాడింది. బంధువులతో లోగిళ్ళు కళకళలాడాయి. ఆలయాన్ని రంగులతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు.

కన్నుల పండువగా రథోత్సవం

విశాలాంధ్ర-దుర్గి : దుర్గిలో కొలువై ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం కనులపండువగా జరిగింది. ఊరేగింపును ఎస్సై వెంకటరమణ ప్రారంభించారు. ఆలయం నుంచి బయలుదేరిన రథోత్సవం గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా స్వామివారి నామ కీర్తనలు నడుమ బస్టాండు సెంటర్‌కు చేరుకుంది. తిరిగి రథోత్సవం ఆలయం వద్దకు చేరుకుంది. ఆలయ కమిటీ సభ్యులు కటకం చినవెంకటయ్య ఈ సందర్భంగా రూరల్ సీఐ జయకృష్ణ, ఎస్సై వెంకటరమ ణను శాలువాలతో సన్మానించారు. ఎటువం టి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బందోబస్తు ఏర్పాటు చేశారు.

కలిసి పనిచేయండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు కలిసి పనిచేయాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సూచించారు. అమరావతి శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ కళ్యాణ మండపంలో గృహసారథుల నియామకంపై సోమవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందజేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి.. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను నియమిస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 72 సచివాలయాలకు కన్వీనర్ల నియామకం పూర్తైందన్నారు. అమరావతి మండలానికి మల్లాదికి చెందిన భవిరిశెట్టి హనుమంతరావును మండల సచివాలయాల కన్వీనర్‌గా నియమించడం జరిగిందన్నారు. ప్రతి వలంటీర్‌కు అనుసంధానంగా త్వరలోనే గృహసారథుల నియామకం జరుగుతుందన్నారు. వీరందరూ సమన్వయం చేసుకొని ప్రజలకు మేలు చేయడంతో పాటు పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొట హరిబాబు, వేంపాజ్వాల లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కమ్యూనిస్టు 'మానికొండ'

వర్ధంతి సభలో నేతల ఘన నివాళి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉత్తమ కమ్యూనిస్టు మానికొండ ముత్యాలరావు అని సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య అన్నారు. స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో సోమవారం ముత్యాలరావు 42వ వర్ధంతి సభ పార్టీ ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. తొలుత ముత్యాలరావు చిత్రపటానికి సీనియర్ నాయకులు కర్రి వెంకటేశ్వరరావు, సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కాశయ్య మాట్లాడుతూ, ముత్యాలరావు పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. భూ పోరాటాలు, ఇళ్ల పట్టాల విషయంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని, క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. మానికొండ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పేద ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సీపీఐ సీనియర్ నాయకులు కర్రి వెంకటేశ్వరరావు, మానికొండ దాంగే, మానికొండ భాస్కర్, మునగాల రామారావు, కర్రి సురేష్, జీ శివ, గుంటక సాంబిరెడ్డి, షేక్ బాషా, హనోక్, శీలం శ్యామ్, శీలం లక్ష్మణ, ఎం.వెంకటేశ్వరరావు, ప్రసాద్, ప్రశాంత్ రాజు, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

'బరి' తెగించారు!

చోద్యం చూస్తున్న పోలీసులు

విశాలాంధ్ర-భట్టిప్రోలు: సంక్రాంతి సంబరాల పేరిట అధికార పార్టీ నేతల అండదండలతో మండలంలోని పల్లెకోనలో గత నాటుగు రోజులుగా యథేచ్ఛగా కోడి పందాలు జరుగుతున్నాయి. బరులను సిద్ధం చేసిన నిర్వాహకులు కోడీ పందాలు నిర్వహించుకునేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పందెం రాయుళ్ళు పల్లెకోనకు తరలివస్తున్నారు. లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. బహిరంగంగా మద్యం విక్రయాలు చేస్తున్నప్పటికి సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడక పోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాన్, సిగిరెట్, కూల్‌డ్రింక్స్ షాపులు, మిఠాయి దుకాణాలు, బిర్యాని పాయింట్లు ఏర్పాటుకు వేలాది రూపాయిలు ధర నిర్ణయించ డంతో అమ్మకం దార్లు ప్రాంగణంలో అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నప్పటికి పట్టించుకునే నాధుడే లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గుండాట, నంబర్ గేమ్, కాయ్ రాజా కాయ్ ఆటల్లో అమాయక యువ కులు వేలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. సైకిల్, ద్విచక్రవాహనం, కారు పార్కింగుల దగ్గర నుంచి ఎంట్రీ ఫీజులు పేరిట ప్రజల్ని దోపిడి చేస్తున్నారని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి.

సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటు పలువురు పల్లెకోనలో జరుగుతున్న నకోడి పందాలను తిలకించేందుకు తరలివస్తున్నారు. ఫ్లడ్‌లైట్లు వెలుతురులో కూడా కోడి పందాలు జరుగుతూనే ఉన్నాయి. మంగళవారం కూడా జరుగుతాయని నిర్వాహకులు అంటున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పల్లెకోన గ్రామంలో జరుగుతున్న కోడి పందాలను తిలకించేందుకు విచ్చేశారు.

నేటి నుంచి పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు జిల్లాల పర్యటన

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు జిల్లాల పర్యటన మంగళవారం నుంచి చేపట్టనున్నారు. బాపట్ల జిల్లా నుంచి ఈ నెల 17న ప్రారంభం అవుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం పాల్ విజయ కుమార్ తెలిపారు. అక్కడ బాపట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశంలో పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. 18న నరసరావుపేట జిల్లా కార్యాలయంలో, 19న ఒంగోలు, 20న నంద్యాల, 21న కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశంలో గిడుగు పాల్గొంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జయప్రదం చేయాలని పాల్ కోరారు. ఈ నెల 26వ తేదీ రిపబ్లిక్ దినోత్సవం రోజున విశాఖపట్నంలో హాథ్ సే హాథ్ జోడో పాదయాత్ర ఏఐసీసీ నాయకులు, పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ప్రారంభించి రెండు నెలల పాటు మార్చి 26వ తేదీన ముగిస్తారని చెప్పారు. ఆ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను సమాయత్తం చేయడానికి పీసీసీ అధ్యక్షులు జిల్లాల పర్యటన చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం పాల్ విజయ కుమార్ తెలిపారు.

సర్వజనుల పండుగ సంక్రాంతి

విశాలాంధ్ర-పెదనందిపాడు : సంక్రాంతి పర్వదినం సర్వజనుల సర్వ కళల వ్యవసాయ ఆధారిత పండుగ అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోటా వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. పెదనందిపాడు పాత బస్టాండ్ వద్ద సంక్రాంతి పండుగ విశిష్టతను, నేటి సమాజంలో వచ్చిన మార్పులను సోమవారం ఆయన ప్రజలకు వివరించారు. కుల మతాలకు అతీతంగా సాంప్రదాయంతో పాటు శాస్త్రీయతను మేళవించి పండుగలను జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. వ్యవసాయం, పర్యావరణం, జీవవైవిధ్యం, ప్రగతి ప్రధాన కళకళలాడే కనుమ పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ కుల, మతాలతో సంబంధం లేకుండా తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజలందరూ జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లిపర రామచంద్రరావు, మిఠాయి కొట్టు శ్రీనివాసరావు, జూపూడి కోటేశ్వరరావు, మరియదాసు, మోషే, వెంకటేశ్వరరావు, దాసు తదితరులు పాల్గొన్నారు.

డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-దుర్గి : డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలను సోమవారం ఎస్సై టి.వెంకటరమణ ప్రారంభించారు. మండల కేంద్రమైన దుర్గిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యాదవుల బజారులో శింగు రాయప్ప, షేక్ చినమస్తాన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహకులు ఎస్సై వెంకటరమణను శాలువాలతో సన్మానించారు.

దర్శకుడు బాబికి ఘన సత్కారం

విశాలాంధ్ర-మంగళగిరి : వాల్తేరు వీరయ్య సినిమాకి ఘనవిజయాన్ని అందించిన ప్రేక్షక దేవుళ్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు సినీ దర్శకుడు కొల్లి బాబి అన్నారు. మంగళగిరి మండలం, కాజా టోల్ ప్లాజా వద్ద చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకణాల శంకర్ దర్శకుడు బాబిని పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దర్శకుడు బాబీ మాట్లాడుతూ మంచి సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారని వాల్తేరు వీరయ్య సినిమా రుజువు చేసిందన్నారు. చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకణాల శంకర్ మాట్లాడుతూ సినిమా అద్భుతంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు నీలాద్రి వంశీ, రేవంత్, కంకణాల రవితేజ, నవీన్, కంచర్ల క్రాంతి, బాలగురుసాయి, రవితేజ పాల్గొన్నారు.

పథకాలు ప్రతి ఇంటికీ చేరవేసే బాధ్యత తీసుకోండి

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరవేసే బాధ్యత తీసుకోవాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సూచించారు. అచ్చంపేటలో గృహసారథుల నియామకంపై నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. ప్రజలకు మంచి చేసే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పనిచేయాలని సూచించారు. కార్యకర్తలను, ప్రజలను, నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. శింగారెడ్డి రామకృష్ణారెడ్డిని అచ్చంపేట మండల సచివాలయాల కన్వీనర్‌గా నియమిస్తున్నట్టు తెలిపారు. త్వరలోనే గృహసారథుల నియామకం కూడా జరుగుతుందన్నారు. వైసీపీ జిల్లా నాయకులు ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ వీరయ్య, జడ్పీటీసీ సభ్యులు షేక్ గఫూర్, మండల వైసీపీ కన్వీనర్ చిలకా చంద్రయ్య, షేక్ మస్తాన్ షరీఫ్, నిమ్మ విజయసాగర్, మంగిశెట్టి కోటేశ్వరరావు, విజయ ప్రతాపరెడ్డి, సాయిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు యోహాను, బత్తుల కోటేశ్వరరావు, రాజేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

గో సంరక్షణ చట్టాన్ని అమలు చేయాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : గో సంరక్షణ ప్రజల బాధ్యత అయితే, చట్టాన్ని పటిష్టముగా అమలు చేయలసింది పోలీస్ అధికారుల నంటూ సోమవారం గోసంరక్షణ సమితి ముఖ్య బాధ్యులు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శోభన్ బాబుకు వినతి పత్రాన్ని అందించారు. దేవాలయలు, విద్యాలయాల వద్ద మాంసం విక్రయాలు నిషేధించాలన్నారు. ప్రముఖ న్యాయవాది చలువాది చిన సత్యనారాయణ, బీజేపీ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు, నాయకులు కట్టా శంకరరావు, చలువాది హరికుమార్, యక్కల రంగా, మురారిశెట్టి కోటేశ్వరరావు, అన్నం వెంకటరమణ, కుంచనపల్లి శ్రీనివాసరావు, ఎద్దులదొడ్డి రమేష్ పాల్గొన్నారు.

ప్రభువు చూపిన మార్గంలో నడవాలి

విశాలాంధ్ర-అమరావతి : ఏసుప్రభువు చూపించిన ప్రేమ మార్గంలో అందరూ నడవాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతిలో ఆంధ్ర ఇవాలంజిలికల్ లూథరన్ సంఘం పరిశుద్ధ యోహాను లూథరన్ దేవాలయం మూడో వార్షికోత్సవ వేడుకల్లో సోమవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. శాంతి, దయ, ప్రేమ అనే మార్గాలను తమ జీవితంలో అందరూ పాటించాలన్నారు. అప్పుడే ప్రపంచం ప్రేమమయమవుతుందన్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్ రాజేశ్వరి, నిమ్మా విజయసాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

'మాగులూరి' సేవలు మరువలేం

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : మాగులూరి ఫౌండేషన్ సేవలు మరువలేమని అర్తిమళ్ళ రమేష్ అన్నారు. పెద్దకూరపాడులో సోమవారం పేద విద్యార్థులకు లాప్‌టాప్‌లు, ఆర్థిక సహాయం అందించారు. ప్రముఖ వ్యాపారవేత్త పొట్టి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు సేవలందించటం శుభపరిణామమని ఆయన అన్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు ప్రవాస భారతీయుడు మాగులూరి ఫౌండేషన్ నిర్వాకులు భాను ప్రకాష్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయటం పూర్వజన్మ సుకృతం అన్నారు. కుంచనపల్లి కిరణ్ కుమార్, ముంతాజ్, బెల్లంకొండ రామ్‌గోపాల్ రావు, కృష్ణారావు, కొండవీటి ప్రసాదు, వడ్లమూడి అప్పారావు తదితరులు పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు.

ఉత్సాహంగా గ్రామీణ క్రీడా పోటీలు

విశాలాంధ్ర-పెదనందిపాడు : సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్థానిక కొల్లా వెంకయ్య మెమోరియల్ లైబ్రరీలో గ్రామీణ క్రీడలు పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్లో సైక్లింగ్, కాలితో కొబ్బరి కాయ విసరడం, మ్యూజికల్ చైర్స్, కర్రసాము తదితర గ్రామీణ క్రీడల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ కొల్లా అనిత మాట్లాడుతూ గ్రామీణ క్రీడల వలన మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతుందని, ప్రజలందరీలో స్నేహభావం పెరుగుతుందని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా కొల్లా వెంకయ్య జ్ఞాపకార్థం ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. స్లోసైక్లింగ్ పోటీలో ప్రథమ బహుమతి ఎం.మోక్షిత్, ద్వితీయ బహుమతి పి.ఆదిత్య, మూడవ బహుమతి ఏ.పృథ్వి, కాలితో కొబ్బరికాయ విసరడం పోటీలో ప్రథమ బహుమతి కంచర్ల గోపి, ద్వితీయ బహుమతి చేవెళ్ల రాము, మూడవ బహుమతి ఎం.గోపివంశీ, కన్సోలేషన్ ప్రైజ్ ఎం.త్రివేణి, మూజికల్ చైర్స్ పోటీలో ప్రథమ బహుమతి కె.చంద్రిక, ద్వితీయ బహుమతి ఎల్.వైష్ణవి, మూడవ బహుమతి ఎం.త్రివేణిలు సాధించారు. ఈ సందర్భంగా చేవెళ్ల రాము బృందం వారిచే కర్రసాము ప్రదర్శన నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ కొల్లా అనిత, యార్లగడ్డ అంకమ్మ చౌదరి, కొల్లా రామన్, బోడావుల హనుమంతరావు, నరిశెట్టి ఆచారి, బండి నాగేశ్వరరావు, కుర్రా హరిబాబు, రావి శివరామకృష్ణయ్య తదితరులు బహుమతి ప్రధానం చేశారు. కర్రసాము బృందం రాష్ట్ర, కేంద్ర స్థాయిలో అవార్డులు పొందిన సందర్భంగా వారిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు, కొల్లా వెంకయ్యచౌదరి, ధూళిపాళ్ల శ్రీనివాసరావు, కొల్లా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ నగర్‌కు మౌలిక సౌకర్యాలు కల్పించండి

విశాలాంధ్ర-గుంటూరు : చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) నగర్‌కు మౌలిక సౌకర్యాలు కల్పించాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. సీపీఐ బృందం సోమవారం చంద్ర రాజేశ్వరరావు నగర్ 1వ బ్లాక్‌లో సమస్యలను అధ్యయనం చేసింది.డివిజన్‌లో దీర్ఘకాలికంగా ఉన్న రోడ్లు, మురుగు కాలువల సమస్యలు పరిష్కరించాలని, తాగునీరు బోర్లు బాగుచేయాలని, అలాగే శ్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కల్పించాలని తదితర సమస్యలు నగర బృందం దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సీపీఐ నగర కార్యదర్శి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీపీఐ బ్లాకు కార్యదర్శి హుస్సేన్ బి, నగర నాయకులు దేవనాయక్, బాబు, రవి, శారద తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో వివిధ పార్టీల కార్యకర్తల చేరిక

విశాలాంధ్ర-తాడేపల్లి : గుండిమెడ గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం జనసేన పార్టీలో చేరారు. వీరిని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి పలు పార్టీలకి పనిచేసిన కార్యకర్తలు నేడు జనసేన పార్టీలో చేరడం జరిగిందని, అలాగే రానున్న రోజుల్లో గ్రామస్థాయిలో, నియోజవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీలో చేరిన వారిలో జెట్టి రమేష్ బాబు, కనపర్తి రవిబాబు, పల్లి నానిజెట్టి, మేడికొండ చిన్న, నామ తోటి నరేష్, నామతోటి వంశీ, కొచ్చర్ల నాగమల్లేశ్వరరావు, బద్దుపూడి శంకర్, దాసరి మేడికొండ ఆనంద్, జట్టి నాగరాజు, ఏసుదాస్, దాసరి పెద్దోడు, జెట్టి సురేష్, కర్రీ ప్రకాష్, పల్లి రమేష్, బద్దిపూడి చంద్ర, బుజ్జ శంకర్, జెట్టి ఏసుబాబు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి మారుతీ రావు, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, లింగాల శ్రీకాంత్, తాడేపల్లి మండల కమిటీ సభ్యులు గంజి రమేష్, జనసేన నాయకులు పెద్దినేని వేణు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ: ఇద్దరి మృతి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు వివరా ప్రకారం నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన గ్రంధి సుబ్రహ్మణ్యం(38) సక్రాంతి పండుగకు గుంటూరులో అత్తవారి ఇంటికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. రొంపిచర్ల మండలం కొనకంచి వారిపాలెం గ్రామానికి చెందిన మాచర్ల కోటేశ్వరావు(27) ద్విచక్ర వాహనంపై అతివేగంగా గుంటూరు నుంచి నర్సరావుపేట వైపునకు వెళ్తూ వేములూరిపాడు ఎన్.ఎస్పీ. కాలువ వద్ద సుబ్రహ్మణ్యం ద్విచక్రాన్ని వేగంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కోటేశ్వరావు అక్కడికక్కడే మృతి చెందాడు. సుబ్రహ్మణ్యంకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులిచ్చిన సమాచారం మేరకు 108ద్వారా గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న యస్.ఐ.లక్ష్మీనారాయణరెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పాఠశాలకు కంప్యూటర్లు బహుకరణ

విశాలాంధ్ర-భట్టిప్రోలు : మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందలి జూనియర్ కళాశాలకు రూ. 70 వేలు విలువ కలిగిన మూడు కంప్యూటర్లను దాతలు అందించినట్లు ఉపాధ్యాయులు పి. హరికృష్ణ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచవరపు రాజ్యలక్ష్మీ జ్ఞాపకార్థం కుమారుడు పాఠశాల పూర్వ విద్యార్థి వెంకటరావు అతని తండ్రి పిచ్చయ్యలు కలసి కళాశాలకు కంప్యూటర్లను అందజేయడం అభినందనీయమన్నారు. కంప్యూటర్లను బహుకరించిన వెంకటరావు సన్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారని తెలిపారు.సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, విద్యా కమిటి ఛైర్మన్ పులిమి కుసుమకుమారి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

శుభోదయ సూపర్ మార్కెట్...లక్కీడ్రా

విశాలాంధ్ర-తాడేపల్లి : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఉండవల్లిలోని శుభోదయ సూపర్ మార్కెట్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం లక్కీ డ్రా నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా విచ్చేసిన లింగంశెట్టి అసోసియేట్స్ అండ్ కన్సల్టెంట్ అధినేత లింగంశెట్టి కిషోర్ కుమార్ లక్కీ డ్రా తీశారు. మొదటి బహుమతి ఎస్.స్వర్ణ లత మొదటి బహుమతి వాషింగ్ మిషన్ గెలుచుకున్నారని, రెండోవ బహుమతి పోలిశెట్టి రమాకృష్ణ కుమారి ఎల్ఈడీ టీవీ గెలుచుకున్నారని, మూడవ బహుమతి టేబుల్ టాప్ వైట్ గ్రైండర్ గెలుచుకున్నారని తెలిపారు. కన్సల్టెన్సీ బహుమతులు 5 హాట్ బాక్స్‌లు లక్కీ డ్రాలో గెలుపొందిన వారికీ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉసా రాంబాబు, బాలాజీ స్వీట్స్ బాలాజీ, శుభోదయ సూపర్ మార్కెట్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లులు

విశాలాంధ్ర, వినుకొండ: నియోజకవర్గంలో సంక్రాంతి సంబరాలుప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని విష్ణుకుండి నగర్లో 32వ అవార్డు టిడిపి కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, తెలుగు యువత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పోటీలను ప్రారంభించారు. స్థానిక ఎన్ఎస్పి కాలువ కట్టపై ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు మహిళలు భారీగా తరలివచ్చారు. రంగవల్లులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సిలేషన్ బహుమతులను ఆంజనేయులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. కౌన్సిలర్ లింగమూర్తి, , టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: సంక్రాంతి పండుగ సంబరాలు సాంప్రదాయ పద్ధతులతో అత్యంత వైభవంగా కుటుంబ సమేతంగా జరిగిన సంక్రాంతి పండుగ సందడి సోమవారంతో వైభవంగా ముగిశాయి.మండలంలో ఇంటింటా భోగిమంటలు, ముచ్చాల ముగ్గులు, గొబ్బెమ్మలు, రేగిపళ్ళు, గంగిరెద్దుల సన్నాయిలతో, హరిదాసుల గాన పద్యాలతో పల్లె వాతావరణంలో, వివిధ రకాల పిండి వంటకాలతో బంధూ మిత్రులతో సంక్రాంతి పండుగ సందడి మారు మ్రోగింది. భోగ భాగ్యాలతో భోగి, తియ్యని కమ్మదనంతో సంక్రాంతి, అందరి జీవితాల్లో వెలుగులు నింపే కమ్మని కనుమ పండుగలతో ప్రతి ఇంటా పండుగ సందడి జరిగింది. అదేవిధంగా మండలంలోని మేరికపేడి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో విజేతలైన వారికి సర్పంచ్ సూసపాటి శివనాగ మల్లేశ్వరి నాయకులు బహుమతులు అందజేశారు.

క్రీడా స్ఫూర్తికి ఆటల పోటీలు దోహదం

విశాలాంధ్ర-గుంటూరు : సంక్రాంతి సందర్భంగా అశోక్ నగర్ ప్రాంతంలో నిర్వహించిన ఆటలు, ముగ్గులు పోటీల విజేతలకు సోమవారం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ అశోక్ నగర్ శాఖ కార్యదర్శి అకిటీ రామచంద్రుడు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ దేశంలోని రైతులు, పాడిపంటలు సమృద్ధిగా సంతోషంగా ఉంటే దేశ ప్రజలు మొత్తం సంతోషంగా ఉన్నట్లేనని వారన్నారు. పిల్లలు, మహిళలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని, పట్టుదలను, పెంపొందించడంలో, ఆత్మస్థైర్యాన్ని పెంచడంలో ఈ విధమైనటు వంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ఆటలు, పాటలు తదితర ఇతర అన్ని అంశాల పైన పట్టు సాధించాలని, ఆ విధంగా తమ కుటుంబానికి ఈ ప్రాంతానికి మంచి పేరు వచ్చే విధంగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. సీపీఐ నగర కమిటీ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, స్థానిక ప్రజలు పాండురంగారావు, మాధగోని సత్తయ్య, బొడ్డుపల్లి శ్రీను, మాధగోని శ్రీనివాస్, ఎరుకల గోపి, అనిల్ కుమార్, గోపాలకృష్ణ, సుధీర్, సుశీల, స్వాతి, విజయ, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎంలో సంక్రాంతి సందడి

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీ ఎస్ఆర్ఎంలో సోమవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. తెలుగు సంస్కృతీ, సంప్రదాయాలకు అద్దం పట్టేలా పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే క్రీడా పోటీలను నిర్వహించారు. రంగవల్లి, మంట లేని వంట(కుకింగ్ విత్ అవుట్ ఫైర్), టగ్ ఆఫ్ వార్, ఉట్టికొట్టే పోటీల్లో ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు. రంగవల్లి(ముగ్గుల) పోటీల్లో అలేఖ్య, సువర్ణ, దీప్తి ప్రథమ స్థానాన్ని దక్కించుకోగా స్వాతి, శిరీష, అంజలి, దివ్య, స్వాతి లేఖలు ద్వితీయ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. అదే విధంగా మంట లేని వంట పోటీల్లో షాలిని, ప్రియాంక, సుధ, ప్రత్యూషలకు ప్రథమ స్థానం లభించగా, అలేఖ్య, కీర్తి, సురేఖ, అన్వేషకు ద్వితీయ స్థానం లభించింది. కప్ స్టాకింగ్ పోటీల్లో వేదశ్రీ, స్వాతిలేఖలు బహుమతులు దక్కించుకున్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమకుమార్, డైరెక్టర్ అనూప్ సూర్యవంశీలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ శివరంగన్, డాక్టర్ అరుంధతీ, డాక్టర్ శ్వేత, డాక్టర్ లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా తెప్పోత్సవం

విశాలాంధ్ర-యడ్లపాడు : మండలంలో మకర సంక్రాంతి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాలాది, లింగారావు పాలెం గ్రామాల్లో నిర్వహించిన తెప్పోత్సవం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాలది గ్రామంలోని హరిహరదాత క్షేత్రం విద్యుదీకరణలతో పాటు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, గంగా పార్వతి సమేత చెన్నమల్లేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను గ్రామ సమీపంలోని చెరువులో వందలాదిమంది భక్తులకు కనువిందుగా తెప్పోత్సవంలో ఊరేగించారు. బాణాసంచా, వాయిద్యాలతో కళకళలాడింది. అర్చకులు పుసులూరి అప్పలాచార్యులు, కారంచేటి ప్రఫుల్ల కుమార్, మల్లికార్జున శాస్త్రిలు ఈ వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

జిల్లాకే తలమానికం...

విశాలాంధ్ర-యడ్లపాడు : సంక్రాంతి వేడుకలలో భాగంగా మండలంలో నిర్వహించే తేపోత్సవం, బల్లకట్టు కార్యక్రమాలు ఉమ్మడి గుంటూరు జిల్లాకే తలమానికంగా నిలుస్తాయని పలువురు అభివర్ణించారు. సంక్రాంతి పర్వదిన వేడుకలలో భాగంగా మండలంలోని జాలాది, లింగారావుపాలెం గ్రామాలతో పాటు చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామంలో తెప్పోత్సవం ప్రతి ఏటా నిర్వహిస్తారని చెప్పారు. దానికి అనుగుణంగానే ఇక్కడ నిర్వహించిన తెప్పోత్సవం, బల్లకట్టు తదితర కార్యక్రమాలలో పాల్గొనటానికి దేశ, విదేశాల్లో స్థిరపడిన పలువురు స్థానికులు గ్రామాలకు విచ్చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమాలకు ఆర్థిక, హార్దిక సహకారాలను అందించదానికి పోటాపోటీగా ఎన్ఆర్ఐలు ముందుకు రావడం విశేషం.

జగనన్న ఇళ్లకు రూ.5 లక్షలు ఇవ్వాలి

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్

విశాలాంధ్ర-గురజాల : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేదలకు పంపిణీ చేస్తున్న జగనన్న ఇళ్ల లబ్దిదారులు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఇవ్వాలని, టిడ్కో ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ డిమాండ్ చేశారు. దాచేపల్లి పార్టీ కార్యాలయంలో సీపీఐ పోరుబాట వాల్‌పోస్టర్లను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ 30 లక్షల ఇళ్ల స్థలాలకు పట్టాలు పంపిణీ చేస్తానని, మొదటి విడత 15 లక్షల గృహాలు రెండవ విడత 15 లక్షల గృహాలు ప్రభుత్వమే కట్టిస్తుందని ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను జగన్ పూర్తిగా విస్మరించారన్నారు. నేడు రూ.1.80 లక్షలు మాత్రమే ఇచ్చి మీరే గృహాలను వెంటనే నిర్మించుకోవాలని అధికారులచే బెదిరిస్తున్నారని, దీనిని సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రభుత్వమే గృహాలను నిర్మించి ఇవ్వాలని లేదా ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ డిమాండ్ చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఈ నెల 17 నుంచి 30 వరకు పోరాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. లబ్ధిదారులతో కలిసి కమిషనర్లకు, తహసీల్దార్ లకు అర్జీలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 6న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు, 22న చలో విజయవాడ నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ, పేద ప్రజలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చి ప్రభుత్వమే గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ గురజాల నియోజకవర్గ నాయకులు తెల్లాకుల సత్యనారాయణ, మేకపోతుల శ్రీనివాస రెడ్డి, కొమెరా వెంకట్రావు, నారాయణ, వైదన వెంకట్, షేక్ జాన్ సైదా పాల్గొన్నారు.

19న 'యోగి వేమన' జయంతి సభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉదయం 10గంటలకు గుంటూరులోని రామన్నపేటలోని జన చైతన్య వేదిక ప్రాంగణంలో ప్రజా కవి యోగి వేమన 351వ జయంతి సభ నిర్వహించనున్నట్లు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సాహితీవేత్తలు డాక్టర్ మోదుగుల రవికృష్ణ, ప్రొఫెసర్ గుమ్మ సాంబశివరావు, గోళ్ళ నారాయణరావు, మానవత చైర్మన్ పావులూరి రమేష్, ప్రముఖ విద్యావేత్త కన్న మాస్టారు ముఖ్య అతిధులుగా వచ్చేసి మాట్లాడనున్నారు. ప్రజాకవి యోగి వేమన భావ జాలాన్ని ఆస్వాదించే అభిమానులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కాజాలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండలం కాజా గ్రామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. గత మూడు రోజుల పాటు జరిగిన ఉత్సవాలు అబ్బురపరిచాయి. ఐద్వా, డీవైఎఫ్ఐల ఆధ్వర్యంలో ప్రతి ఏడాది వలె ఈ దఫా కూడా రెట్టింపు ఉత్సాహంతో యువకులు ఆట పాటల్లో మునిగితేలారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ 1959లో అప్పటి పెద్దలు మొదలుపెట్టిన ఈ సంస్కృతిని ప్రతి సంవత్సరం కూడా అందరం కలసి ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. కాగా గత మూడు రోజులు పాటు జరిగిన సంక్రాంతి ఆటల పోటీల ముగింపు బహుమతి ప్రధాన సభకు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కేవీఎస్ సాయిప్రసాద్ క్రీడా ప్రాంగణంలో షటిల్, స్లో సైకిల్, చెస్, వాలీబాల్, సాంస్కృతిక పోటీలలో బాలబాలికలు తమ ప్రతిభను చాటారు. ప్రేక్షకులు చిన్నారుల పోటీసరళిని చూసి మంత్రముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు బొమ్ము త్రికేష్ రెడ్డి, ఆర్థల సాంబశివరావు, ఆదిశేఖర్, బి.కోటేశ్వరి, అప్పికట్ల ప్రకాశరావు, కారుమూరు మాధవరెడ్డి, సింహాద్రి సుమ, ఆర్థల శ్యామల జ్యోతి, అవుతు విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈదా ప్రతాపరెడ్డి, సింహాద్రి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కాగా కామ్రేడ్ సింహాద్రి బసవన్నయ్య, కామ్రేడ్ ఆప్టికట్ల శ్రీనివాసరావు మాస్టర్ స్మారక సంక్రాంతి ఆటల పోటీలు ఆర్థల సూర్యనారాయణ క్రీడా ప్రాంగణంలో ఉత్సాహంగా ముగిసాయి.

ఘనంగా కనుమ ఉత్సవాలు

విశాలాంధ్ర-రెంట చింతల : కనుమ పండుగ సందర్భంగా సోమవారం స్థానిక గోశాలలో గోమాత పూజలు చేశారు. పలువురు మహిళలు, రైతులు, రెంటచింతలకు చెందిన ప్రముఖ వ్యక్తులు గోవులకు గడ్డి, గుగ్గిళ్లు తినిపించారు. భక్తిశ్రద్ధలతో గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో గుంటక కాశిరెడ్డి, నాళం బాబు, రామమూర్తి, సైదయ్య, లక్ష్మినారాయణ, సైదులు, రాముడు వాసవి మహిళా మండలి సభ్యురాళ్లు, పలువురు అన్నదాతలు పాల్గొన్నారు.

వీరసింహారెడ్డి సినిమాను తిలకించిన జీవీ

విశాలాంధ్ర, వినుకొండ: నందమూరి బాలకృష్ణ, శృతిహాసన్ జంటగా వాస్తవ సంఘటనలతో రాయలసీమ ఫ్యాక్షనిజం బ్యాక్ డ్రాప్ గా తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్ ట్రైనర్ వీర సింహారెడ్డి సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12వ తేదీన రిలీజ్ విజయం సాధించి భారీ కలెక్షన్లతో దూసుకుపోతుంది. సంక్రాంతి పండుగ ఆదివారం వినుకొండ పట్టణంలోని కీర్తి థియేటర్లో ఫస్ట్ షో వీర సింహారెడ్డి చిత్రాన్ని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ వీర సింహారెడ్డిగా, జయసింహారెడ్డి గా రెండు పాత్రల్లో ఆయన అద్భుతంగా నటించి ప్రేక్షకులను, అభిమానులను ఆకట్టుకున్నారని అన్నారు. సినిమాలో బాలయ్య బాబు డైలాగులు, సన్నివేశాలు ప్రజలను ఆలోచింపజేస్తూ, యువతకు మంచి సందేశాన్ని ఇచ్చిందని అన్నారు. థియేటర్ వద్ద బాలకృష్ణ అభిమానులు జీ.వి ఆంజనేయులును ఘనంగా సన్మానించారు.

సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక 'సంక్రాంతి'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు సంప్రదాయాలకు ప్రతిబింబించే విధంగా మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా 'సంక్రాంతి' పండుగ నిలుస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామంత్రి అంబటి రాంబాబు, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా అన్నారు. తూర్పు నియోజకవర్గంలోని 56వ డివిజన్ నెహ్రూనగర్‌లో కార్పొరేటర్ అయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 'అయిశెట్టి సీతారామయ్య ఛారిటబుల్ ట్రస్ట్' సౌజన్యంతో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా పలు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి వాటిల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు ఎక్కువగా పల్లె, గ్రామీణ వాతావరణంలో నిర్వహిస్తుంటారని, నగరాల్లో కూడా తెలుగు సంస్కృతీ, సంప్రదాయాలను తెలుపుతూ సంక్రాంతి సంబరాలు నిర్వహించటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్.సజీల, అబ్దుల్ సలాం, వాసు, ఉమా మహేశ్వరరావు, హుస్సేన్, రమేష్ పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పరిశీలన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో నిర్మిస్తున్న మాతా శిశు సంరక్షణ భవన నిర్మాణాన్ని ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, జింఖానా ప్రతినిధులు సోమవారం ఉదయం పరిశీలించారు. ఇటీవల మాతా శిశు సంరక్షణ భవనాన్ని గతంలో కొద్దిపాటి మాత్రమే నిర్మించి ఆపేసిన భవన నిర్మాణాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి చేతుల మీదుగా పున:శంఖు స్థాపన చేశారు. అప్పటి నుంచి పనులు జరుగుతుండటంతో జింఖానా ప్రతినిధులు వెనిగళ్ళ బాలభాస్కరరావు, ఆళ్ల శ్రీనివాసరెడ్డి, హనుమంతరావు, గౌతమ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ నీలం ప్రభావతితో కలిసి ఎమ్మెల్యే ముస్తఫా పరిశీలించారు. ఈ సందర్భంగా జింఖానా ప్రతినిధులు మాట్లాడుతూ రూ.85కోట్లతో ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నా, ఇంకా మరిన్ని నిధులు కావటంతో నిధుల సమీకణకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఎవరైనా విరాళాల రూపంలో ఆర్థిక సాయం చేయవచ్చని తెలిపారు. ఎన్నారై కానూరి రామచంద్రరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ.20కోట్లు విరాళం ఇచ్చారని, అత్యాధునిక సదుపాయాలతో రాష్ట్రంలోనే పేరుగాంచిన ఆసుపత్రిగా నిలపటానికి మాతా శిశు సంరక్షణ భవనాన్ని నిర్మిస్తున్నట్లు వారు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ భవనాన్ని జింఖానా వారి ఆధ్వర్యంలో నిర్మించటం అభినందనీయమని, తనవంతుగా ప్రభుత్వం నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. త్వరితగతిన భవనాన్ని నిర్మించి జీజీహెచ్‌లో సమస్యలను పరిష్కరించనున్నట్టు ఆయన వెల్లడించారు.

అలుపెరుగని పోరాట యోధుడు 'రావుల'

విశాలాంధ్ర-మంగళగిరి : ఎర్రజెండా ముద్దుబిడ్డ, అలుపెరగని పోరాట యోధుడు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, మంగళగిరి నియోజకవర్గ మాజీ కార్యదర్శి రావుల శివారెడ్డి అని వక్తలు పేర్కొన్నారు. రెండో వర్ధంతి సభను స్థానిక వేములపల్లి శ్రీకృష్ణ భవనంలో సోమవారం నిర్వహించారు. మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల జంగాల అజయ్ కుమార్ రావుల శివారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పార్టీ కోసం చేసిన కృషిని కొనియాడారు. వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌ను నిర్మించడంలో శివారెడ్డి కృషి మరువలేనిదన్నారు. చిన్ని తిరుపతయ్య, జాలాది జాన్ బాబు సహకారంతో కార్యాలయ నిర్మాణం అంతా తానై నడిపించారన్నారు. కార్యకర్తలను ఆదుకొని ప్రోత్సహించడం, పార్టీ కార్యక్రమాల్లో చాలా చురుగ్గా పాల్గొనే వారని గుర్తుచేశారు. సీపీఐ అధికారంలోకి రావాలని చెప్పి మంగళగిరి మున్సిపల్ వైస్ చైర్మన్‌లను, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, పంచాయతీలు గెలుపునకు కృషి చేశారని అన్నారు. నూతక్కి గ్రామ అభివృద్ధితో పాటు గ్రామ చుట్టుపక్కల డొంక రోడ్లు నిర్మాణం మురుగు కాలవలు, వంతెనల నిర్మాణం, శ్మశాన వాటికలు అభివృద్ధిలో కామ్రేడ్ రావుల శివారెడ్డి కృషి అభినందనీయమని కొనియాడారు. నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, కాబోతు ఈశ్వరరావు, జువ్వది సాంబశివరావు, సాంబిరెడ్డి, దారా మరియదాసు, తాడేపల్లి సహాయ కార్యదర్శి తుడిమెళ్ళ వెంకటయ్య, ఏఐటీయూసీ నాయకులు చిన్ని సత్యనారాయణ, చేనేత కార్మిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, బత్తూరి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి మారుపేరు 'జవాన్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : త్యాగానికి మారుపేరు 'జవాన్' అని విశ్రాంత ఆర్టీసీ అధికారి వీకెఎస్ మల్లేశ్వరరావు అన్నారు. సైనికుడనే పదం వినగానే ఒళ్లు పులకరిస్తుందని వెల్లడించారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'జాతీయ సైనిక'దినోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ యుద్ధ రంగంలో మంచుకొండల్లో, ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వర్తిస్తూ దేశాన్ని కంటికి రెప్పలా కాపలాకాయడం, అవసరమైతే తూటాకు ఎదురుగా నిలవటం పవిత్ర కార్యంగా భావిస్తాడు సైనికుడు అని వక్కాణించారు. దేశం ఎదుర్కొన్న సరిహద్దు పోరాటాలు, యుద్ధాలు, ఉగ్రవాదుల చొరబాట్లు, అంతర్గత ఘర్షణల్లో తమ అమూల్య ప్రాణాలను అర్పించిన ముద్దుబిడ్డలను గుర్తు చేసుకోవటం, శ్రద్ధాంజలి ఘటించటం పౌర సమాజం బాధ్యత అని సూచించారు. రచయిత బండి జమదగ్ని మాట్లాడుతూ 1948లో చిట్టచివరి బ్రిటీష్ కమాండర్ సర్‌ప్రాన్సిస్ బచ్చర్ నుంచి భారతీయ సైన్యం తొలి కమాండర్ ఇన్-చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ కెఎం కరియప్ప బాధ్యతలు స్వీకరించారని, అందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం జనవరి-15,16 తేదీలలో ఆర్మీ దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో వ్యక్తిగత జీవితాలు పణంగా పెడుతూ దేశాన్ని అన్ని విధాలా కాపాడుతూ ఆపదల్లో ఆదుకునే భారత సైన్యానికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, రాజశేఖర్ తదతరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

విశాలాంధ్ర - నకరికల్లు : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందిన సంఘటన మండలంలోని అడ్డరోడ్డు గ్రామం వద్ద చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మాచవరం మండలం నాగేశ్వరపురం తండాకు చెందిన బాణావత్ నానిక నాయక్ ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఉదయం, సాయంత్రం వేళల్లో రొంపిచర్ల మండలంలోని మర్రిచెట్టుపాలెం దగ్గరలో గల అను డైరీకి పాలు తీసుకెళ్తుంటాడు. ఈ క్రమంలో 15వతేదీన రాత్రి అడ్డరోడ్డు వద్దకు చేరుకున్న ఆయన ఆటోను అతివేగంగా వచ్చిన కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో నానిక నాయక్ తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం నరసరావుపేటకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

లింగారావుపాలెంలో బల్లకట్టు...

లింగారావుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతారామ దేవస్థానం ఆలయాల్లో ప్రత్యేక పుష్పాలంకరణలతోపాటు ఆయా ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని చెరువులో బల్లకట్టుతో తెప్పోత్సవం నిర్వహించారు. వేలాది మంది భక్తులు వీక్షించారు.

నోటీసు

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No: 145/2011 in O.S.No: 346/1995

బిట్వీన్ :

1. తిమ్మరాజు సత్యనారాయణ (లేటు)
2. తిమ్మరాజు అన్నపూర్ణమ్మ మరియు ఇతరులు

– డి.హెచ్.ఆర్స్

మరియు

1. కురాకుల వెంకటేశ్వర రెడ్డి (లేటు)
2. కురాకుల వెంకాయమ్మ మరియు యితరులు

–జె.డి.ఆర్స్

To,

J.Dr No: 2 : కురాకుల వెంకాయమ్మ W/o. లేటు వెంకటేశ్వరరెడ్డి

J.Dr No: 3 : కురాకుల సుబ్బమ్మ D/o. లేటు వెంకటేశ్వరరెడ్డి

J.Dr No: 4 : కురాకుల వెంకట్రామ రెడ్డి S/o. లేటు వెంకటేశ్వరరెడ్డి

J.Dr No: 5 : కురాకుల రమణమ్మ D/o. లేటు వెంకటేశ్వరరెడ్డి

అందరు కరాలపాడు గ్రామము పిడుగురాళ్ళ మండలం, పల్నాడు జిల్లాకు చెందినవారు.

పై కోర్టులో డి.హెచ్.ఆర్స్ మీపై దాఖలు చేసిన **E.P.No: 145/2011** లో మీకు నోటీసులు అనేకసార్లు పంపిననూ తీసికొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు పై **E.P.No: 145/2011** లో మీకు గల అక్షేపణలు తెలుపుకొనుటకు **ది.19-01-2023 ఉదయం 10.30ని ॥లకు** పై కోర్టులో హాజరు కాగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 19-01-2023

దుగ్గిరాజు అనంతరామయ్య
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్
గురజాల సెల్ : 7671054310

Indian Bank – ALLAHABAD

మంగళగిరి బ్రాంచి
డి.నెం.1-448, సమత హాస్పిటల్ ఎదురు, గౌతంబుద్ధ రోడ్, మంగళగిరి, గుంటూరు జిల్లా. ఫోన్: 08645 -234249
ఇ-మెయిల్: mangalagiri@indianbank.co.in

స్వాధీనతా ప్రకటన Appendix-IV {రూలు- 8(1)} (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర పార్కా, యజమాని : గుడిస వంశి, ఒసిసి ట్రేడ్ ఫైనాన్స్ అకౌంట్ నెం.50431539234, యఫ్ఐటియల్ అకౌంట్ నెం.7005299811, డబ్ల్యూసిటియల్ అకౌంట్ నెం. 7005348522** వారు మా మంగళగిరి బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము ఒసిసి ట్రేడ్ ఫైనాన్స్ ప్రకారం **రూ.20,85,162/- (అక్షరముల ఇరవై లక్షల ఎనభైఐదు వేల నూటఅరవై రెండు రూపాయలు మాత్రము), యఫ్ఐటియల్ ప్రకారం రూ.1,45,941/- (అక్షరముల ఒక్క లక్షా నలభైఐదు వేల తొమ్మిది వందల నలభైఒక్క రూపాయలు మాత్రము), డబ్ల్యూసిటియల్ ప్రకారం రూ.1,16,542/- (అక్షరముల ఒక్క లక్షా పదహారు వేల ఐదు వందల నలభై రెండు రూపాయలు మాత్రము)** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.14-07-2022** న డిమాండు నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.12-01-2023**న స్వాధీనతలోకి తీసుకోవడమైనదని ఋణగ్రహీత/హామీదారు/చట్టబద్ధమైన వారసులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసుఇచ్చి తెలియజేయడమైనది. సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా బకాయిసొమ్ము **ది.14-07-2022 నాటికి ఒసిసి ట్రేడ్ ఫైనాన్స్ ప్రకారం రూ.20,85,162/- (అక్షరముల ఇరవై లక్షల ఎనభైఐదు వేల నూటఅరవై రెండు రూపాయలు మాత్రము), యఫ్ఐటియల్ ప్రకారం రూ.1,45,941/- (అక్షరముల ఒక్క లక్షా నలభైఐదు వేల తొమ్మిది వందల నలభైఒక్క రూపాయలు మాత్రము), డబ్ల్యూసిటియల్ ప్రకారం రూ.1,16,542/-** (అక్షరముల ఒక్క లక్షా పదహారు వేల ఐదు వందల నలభై రెండు రూపాయలు మాత్రము)(డిమాండ్ నోటీసు నాటికి చెల్లించిన బకాయి తగ్గించబడును) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

గుంటూరు రెవిన్యూ జిల్లా, అమరావతి రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతవరం సబ్ డిస్ట్రిక్ట్, తాళ్ళూరు మండలం, శాఖవరం గ్రామము, సర్వే నెం.194, టౌన్‌షిప్ నెం.15, సెక్టార్ 132, కాలనీ నెం.580, బ్లాక్ నెం.1247, ప్లాట్ నెం.19 నందు **శ్రీ గుడిసె రాజ(హామీదారు)**కు చెందిన 120 చ॥గ॥లు లేదా 100.3352 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** 12 మీ॥ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.15-132-580-1247-18-హెచ్3, **పడమర :** ప్లాట్ నెం.15-132-580-1247-1-హెచ్3, **ఉత్తరం :** 15.6 మీ॥ రోడ్డు.

తేది : 12-01-2023
స్థలం : మంగళగిరి

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 461 / 2020

Between :
UCO BANK,Main Branch, 9/1, Arundelpet, Guntur City, Guntur Dist, A.P.-522002. **...APPLICANT**
AND
M/s. Vigneswara Cotton Mills, Rep. by its Prop. & Others. **...DEFENDANTS**

To:
D-1:M/s. Vigneswara Cotton Mills,Rep. by its Prop. **Innamuri Venkata Lakshmi Kumari.**
D-2:InnamuriVenkata Lakshmi Kumari, W/o.Subra Manyam.
D-3:InnamuriSubramanyam, S/o.Garataiah.
D-4: InnamuriBasavaiah, S/o.Garataiah.
All are R/o. Dr.No.25-18-19, Sampath Nagar, Main Road, Guntur-522004.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **25-01-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 854 / 2021

Between :
Union Bank of India,(e-Andhra Bank),Hindu College Campus Branch,Market Center, Guntur Dist.,Rep. by its Chief Manager. **... APPLICANT**
And
M/s. Farook Traders, Rep. by its Proprietor & Others **...DEFENDANTS**

To:
D-1:M/s. Farook Traders, Rep. by its Proprietor- **Shaik Abdul Razak, S/o. Abdul Raheem.** R/o.Shop No.18, BR Stadium Complex, Galib Market, Ponnur Road, Guntur.
D-2:Shaik Abdul Razak, S/o. Abdul Raheem. (Proprietor), R/o. Dr.No.20-2-11, Bhikaridas Street Chowthra Centre, Guntur.
D-3:Shaik Siddique, S/o. Saida,R/o. Dr.No.17-12-293/1, GolusuKondalaRao Nagar, Suddapalli Donka, Old Guntur.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **03-02-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 853 / 2021

Between :
Union Bank of India,(e-Andhra Bank),Hindu College Campus Branch,Market Center, Guntur Dist.,Rep. by its Chief Manager. **...APPLICANT**
AND
M/s. Lalitha Medical & JEE Academy Rep. by its Mg.Partner & Others **...DEFENDANTS**

To:
D-1: M/s. Lalitha Medical & JEE Academy, Rep.by its Mg. Partner-Jonnalagadda Peraiah. (Borrower).
D-2:JonnalagaddaPeraiah,S/o.NageswaraRao. (Mg. Partner).
D-3:JonnalagaddaVenuKumari, W/o.Peraiah. (Partner),All are R/o.Dr.No.3-1-93/A, Rajendra Nagar, 1st Line, Guntur-522 006.
D-4:Jonnalagadda Nageswara Rao, S/o.Peraiah, (Guarantor),R/o.Dr.No.1-80-3, Borupalem Village, Thulluru Mandal, Guntur-522 237.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **03-02-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM